**ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీ సిఆర్‌డిఏ)**
**కమిషనర్ కార్యాలయం, లెనిన్ సెంటర్, విజయవాడ.**

**పత్రికా ప్రకటన**
**తేదీ: 04-03-2025**

## ఏపి సిఆర్‌డిఏ కార్యాలయంలో ఘనంగా ప్రారంభమైన జాతీయ భద్రతా వారోత్సవాలు

54వ జాతీయ భద్రతా వారోత్సవాలు విజయవాడలోని ఏపి సిఆర్‌డిఏ ఆఫీసులో ఘనంగా మొదలయ్యాయి. కమిషనర్ కె. కన్నబాబు ఆదేశాల మేరకు సిఆర్‌డిఏ ఆఫీసులోని OHS (occupational health and safety) విభాగం ఈ వారోత్సవాలను జరుపుతోంది. ఈ సందర్భంగా భద్రత, ఆరోగ్య వారోత్సవాలకు సంబంధించిన పతాకాన్ని అదనపు కమిషనర్లు మల్లారపు నవీన్ (ఐఏఎస్), సూర్య సాయి ప్రవీణ్ చంద్ (ఐఏఎస్) ఆఫీసు ఆవరణలో ఎగురవేశారు. అనంతరం ఉద్యోగులతో జాతీయ వారోత్సవాల లక్ష్యాలకు అనుగుణంగా నడుచుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. తర్వాత మల్లారపు నవీన్ (ఐఏఎస్) మాట్లాడుతూ రాబోయే రోజుల్లో అమరావతి నగర నిర్మాణం కోసం వేలాదిమంది కార్మికులు వలస వస్తారని వారికి సంబంధించిన భద్రత, ఆరోగ్యం సిఆర్‌డిఏ బాధ్యత అని గుర్తు చేశారు. ముందు మనలో ప్రతి ఒక్కరం అవగాహన కలిగి ఉంటే తర్వాత దానికి తగ్గ జాగ్రత్తలు తీసుకోవడం సులువు అవుతుందని అన్నారు.

అలాగే మరో అదనపు కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ (ఐఏఎస్) మాట్లాడుతూ నేడు చాలా చోట్ల పరిశ్రమల్లో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, అందుకు సరైన అవగాహన, జాగ్రత్త లేకపోవడమే కారణమని అన్నారు. ఇలాంటివి మనం పని చేసే చోట జరగకుండా జాగ్రత్త పడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అందుకే సిఆర్‌డిఏ ఇంజినీరింగ్ సిబ్బందికి సిపిఆర్, ఫస్ట్ ఎయిడ్ వంటి వాటిపై అవగాహన తరగతులు నిర్వహిస్తున్నామని చెప్పారు.

అనంతరం అదనపు కమిషర్లు ఇరువురూ సిఆర్‌డిఏ ఆఫీసులో రక్తదానం చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌డిఏ ఆఫీస్ ఓఎమ్ వల్లభనేని శ్రీనివాస్, జాయింట్ డైరెక్టర్లు అజయ్,  రామరాజు, సిఆర్‌డిఏ లేబర్ అసిస్టెంట్ కమిషనర్ చక్రధర్, సినియర్ ఓహెచ్‌ఎస్ స్పెషలిస్టులు షేక్ తమీజ్, జి. గోపి కృష్ణ, సుధాకర్ పాల్, హరికృష్ణ, ప్రదీప్, హెరోన్ పాల్ మొదలైన వారు పాల్గొన్నారు.

**కమిషనర్ కార్యాలయం**

**ఏపిసిఆర్‌డిఏ**